'బంతీ చామంతి ముద్దాడుకున్నాయిలే..' అనే పాటను ఓ సినీ కవి రాశాడంటే ఈ పూల సోయగం ఎంతగా ఆకట్టుకుంటుందో ఇట్టే అర్థమవుతుంది. రంగురంగుల బంతి, చామంతి పూలను చూస్తే మగువలతో పాటు ప్రకృతి ప్రేమికులు సైతం పరవశించి పోతుంటారు. మొయినాబాద్ మండలంలోని అమలాపూర్, సురంగల్‌లో ఈ పూల సాగు కనువిందు చేస్తోంది. నేలకు పసుపు పచ్చని రంగేసిన మాదిరిగా ఉన్న ఈ తోటలను చూసి బాటసారులు చూపు తిప్పుకోలేకపోతున్నారు.

- ఆంధ్రజ్యోతి ఫొటోగ్రాఫర్, రంగారెడ్డి జిల్లా

పుష్ప సోయగం.. ప్రకృతి పరవశం





జై బోలో హనుమాన్‌కీ..





యాచారం మండలంలో హనుమాన్ జయంతి వేడుకలను గురువారం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఆంజనేయ స్వామి దేవాలయాలను పచ్చటి తోరణాలు, పుష్పాలతో శోభాయమానంగా అలంకరించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు ప్రత్యేక పూజలు, అభిషేకాలు, హోమాలు నిర్వహించారు. దీంతో పట్టణాలు, పల్లెలు హనుమ నామస్మరణతో మార్మోగాయి. నందివనపర్తి గ్రామంలో భక్తులు బైక్‌ర్యాలీ నిర్వహించారు. - యాచారం, మే 22(ఆంధ్రజ్యోతి)



మాట్లాడుతున్న ప్రణయ్

ఇంటర్ గురుకులాలను ఎత్తివేస్తే ఊరుకోం

» ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ప్రణయ్

శంషాబాద్, మే 22 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ రాష్ట్రంలోని ఇంటర్మీడియెట్ గురుకులాలను ఎత్తి వేయాలని ప్రభుత్వం చూస్తుందని, ఆ నిర్ణయాన్ని వెనక్కు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ప్రణయ్ అన్నారు. ఈ మేరకు గురువారం సాయంత్రం శంషాబాద్‌లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ కార్పొరేట్ కళాశాలల్లో లక్షల రూపాయల ఫీజు చెల్లించలేని చాలామంది పేద విద్యార్థులు గురుకులాల్లో ఇంటర్ విద్యను అభ్యసిస్తున్నారని తెలిపారు. ఇప్పటికైనా గురుకులాలను ఎత్తివేయాలనే నిర్ణయాన్ని ప్రభుత్వం ఉపసంహరించుకోవాలన్నారు. ప్రభుత్వం మొండిగా వ్యవహరిస్తే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

ఏసీపీగా లక్ష్మీనారాయణ బాధ్యతల స్వీకరణ



షాద్‌నగర్, మే22(ఆంధ్రజ్యోతి): షాద్‌నగర్ ఏసీపీగా లక్ష్మీనారాయణ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేసిన ఏసీపీ రంగస్వామి బదిలీ కావడంతో మహబూబ్‌నగర్ సీసీఎస్‌లో డీఎస్పీగా పని చేసిన లక్ష్మీనారాయణ షాద్‌నగర్‌కు వచ్చారు.

ఉపాధి హామీ పథకాన్ని పకడ్బందీగా నిర్వహించాలని కేంద్రం ప్రభుత్వం నిర్ణయించింది. పనులు పారదర్శకంగా చేపట్టేందుకు, కూలీలకు వేతనాల చెల్లింపుల్లో తేడా రాకుండా పథకాన్ని తన కంట్రోల్‌లోకి తీసుకుంది. రాష్ట్ర ప్రభుత్వ పర్యవేక్షణ లేకుండా అంతాతానై 'ఉపాధి' పథకాన్ని ముందుకు తీసుకుపోవడానికి 'యుక్తధార' అనే ప్రత్యేక యాప్‌ను రూపొందించింది. ఇప్పటికే పైలట్ ప్రాజెక్టు కింద జిల్లాలోని 21 మండలాల్లో మండలానికి ఒక పంచాయతీ చొప్పున 21చోట్ల యుక్తధార పోర్టల్ ద్వారా ఉపాధి పనులు చేపడుతున్నారు.

పనుల వివరాలు	
జాబ్‌కార్డులున్న కుటుంబాలు	1,59,043
మొత్తం కూలీలు	2,61,493
పనులకు వెళ్లే కుటుంబాలు	27,745
హాజరవుతున్న కూలీలు	40,183
పనులకు వెళ్తున్న మహిళలు	27,554
పనులకు వెళ్తున్న పురుషులు	12,629
ఏప్రిల్‌లో మొత్తం పనిదినాలు	3,31,448
మహిళల పనిదినాలు	2,24,739
పురుషుల పనిదినాలు	1,06,709

ఉపాధిలో అక్రమాలకు చెక్!

కేంద్రం చేతిలో స్టీరింగ్



పథకం నిర్వహణకు పకడ్బందీ చర్యలు

అవకతవకలు జరక్కుండా ప్రత్యేక యాప్

'యుక్తధార' ద్వారా పనులు, చెల్లింపులు

రాష్ట్ర ప్రభుత్వ బాధ్యతలు తొలగింపు



రంగారెడ్డి అర్బన్, మే 22 (ఆంధ్రజ్యోతి) : మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం ఇక పూర్తిస్థాయిలో కేంద్ర ప్రభుత్వం ఆధీనంలోకి వెళ్లిపోనుంది. రాష్ట్ర ప్రభుత్వాల పర్యవేక్షణ ఉండకుండా కేంద్రం అంతాతానై పథకాన్ని నడపనుంది. ఉపాధిహామీ పథకానికి ఏటా కేంద్ర బడ్జెట్‌లో నిధులు కేటాయిస్తుంది. అయితే నిధుల ఖర్చు, పనుల గుర్తింపు తదితర వాటిని అమలు చేసే బాధ్యతను రాష్ట్ర ప్రభుత్వం తీసుకునేది. దీంతో పెద్దఎత్తున అక్రమాలు, అవకతవకలు జరుగుతున్నాయనే ఆరోపణలు ఉన్నాయి. ఈ క్రమంలో అక్రమాలకు చెక్‌పెట్టి పారదర్శకంగా పథకాన్ని అమలు చేయాలనే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం ప్రత్యేకంగా 'యుక్తధార' యాప్‌ను తీసుకొచ్చింది. ఇప్పటికే పైలట్ ప్రాజెక్టు కింద జిల్లాలోని 21 మండలాల్లో మండలానికి ఒక పంచాయతీ చొప్పున 21చోట్ల యుక్తధార పోర్టల్ ద్వారా ఉపాధి హామీ పనులు చేపడుతున్నారు.

అన్నీ యాప్ ద్వారానే..

ఉపాధిహామీ పథకంలో భాగంగా గ్రామీణ ప్రాంతాల్లో చేపడుతున్న ఉపాధి పనుల గుర్తింపు దగ్గర నుంచి పనులకు వచ్చే కూలీల

మిగతా 8వ పేజీలో...



'యుక్తధార' యాప్ వినియోగం బాగుంది

యుక్తధార యాప్ వినియోగం ఇప్పటికే ప్రారంభించాం. జిల్లాలోని 21 మండంలో ఒక్కో గ్రామంలో ఈ యాప్‌ను వినియోగిస్తున్నాం. ఇప్పటి వరకు ఈ యాప్ ద్వారా ఎలాంటి సమస్యలు ఉత్పన్నం కాలేవు. పనుల ఎంపిక, అంచనాలు, బిల్లుల చెల్లింపుల వరకూ అన్నీ యాప్ ద్వారా కొనసాగుతున్నాయి.

శ్రీలత, డీఆర్‌డీఏ పీడీ

రాజ్యాంగాన్ని రక్షించుకుందాం

» ఏఐసీసీ మెంబర్ వంశీచంద్‌రెడ్డి



నర్సప్పగూడలో మాట్లాడుతున్న ఏఐసీసీ మెంబర్ వంశీచంద్‌రెడ్డి

నందిగామ, మే 22(ఆంధ్రజ్యోతి): బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం అంబేడ్కర్ రూపొందించిన రాజ్యాంగాన్ని రక్షించుకుందామని ఏఐసీసీ మెంబర్ వంశీచంద్‌రెడ్డి అన్నారు. గురువారం నందిగామ మండల పరిధిలోని నర్సప్పగూడలో నిర్వహించిన జైబాపు, జైభీమ్, జైసంవిదాన్ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌తో కలసి వంశీచందర్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేడ్కర్ రచించిన రాజ్యాంగం ద్వారా ప్రజలకు సమానత్వ ఫలాలు అందుతున్నాయన్నారు. భారత రాజ్యాంగంతో బడుగు బలహీన వర్గాలు నేడు రాజకీయంగా, ఉద్యోగపరంగా ఉన్నత స్థానాల్లో ఉన్నారని తెలిపారు. బ్రిటిషర్లతో పోరాడి గాంధీజీ దేశానికి స్వాతంత్ర్యం తీసుకువచ్చాడని, అటువంటి మహాత్ముని బీజేపీ ప్రభుత్వం అడుగడుగునా విమర్శిస్తుందన్నారు. అంతేకాకుండా గాంధీజీని చంపిన గాడ్సేను పూజిస్తుందని ఆరోపించారు. రాజ్యాంగం ప్రమాదంలో పడిందని గుర్తించిన రాహుల్‌గాంధీ.. దేశాన్ని రక్షించాలని కంకణం కట్టుకుని దేశవ్యాప్తంగా జైబాపు, జైభీమ్, జైసంవిదాన్ కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజలకు వాస్తవాలు వివరించాలని తెలిపారన్నారు. అంబేడ్కర్ పెట్టిన భిక్షతోనే దేశం అన్నిరంగాల్లో అభివృద్ధి చెందుతున్నదని, ప్రతీ పేదవాడికి న్యాయం జరుగుతుందని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. అంతకుముందు నర్సప్పగూడ గ్రామస్తులు వంశీచంద్‌రెడ్డి, ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌లకు ఘనస్వాగతం పలికారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ సులోచన క్రిష్ణారెడ్డి నాయకులు శివశంకర్‌గౌడ్, జిల్లెల్ల రాంరెడ్డి, జంగ నర్సింహులు, హరినాథ్‌రెడ్డి, సుదర్శన్‌గౌడ్, బాబర్‌ఖాన్, రఘు, బాల్‌రాజ్‌గౌడ్, కావలి క్రిష్ణ, కొమ్ము క్రిష్ణ, చంద్రపాల్‌రెడ్డి, రవీందర్ ముదిరాజ్, రాజు నాయక్, గబ్రు, శేఖర్, శివకుమార్, కాట్న బాల్‌రాజ్, రూప్‌సింగ్, లక్ష్మణ్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఖానాపూర్‌లో ఇంటిగ్రేటెడ్ స్కూల్

» రాష్ట్ర ఈడబ్ల్యూఐడీసీ ఎండీ గణపతి రెడ్డి

తలకొండపల్లి, మే22(ఆంధ్రజ్యోతి): తలకొండపల్లి మండలం ఖానాపూర్ గ్రామంలో త్వరలో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలను ఏర్పాటు చేయనున్నట్లు రాష్ట్ర విద్యా, సంక్షేమ మౌళిక సదుపాయాల అభివృద్ధి సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ గణపతిరెడ్డి తెలిపారు. ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ఆదేశానుసారం గురువారం ఖానాపూర్ గ్రామంలో పాఠశాలకు ఎంపిక చేసిన స్థలాన్ని ఈడబ్ల్యూఐడీసీ అధికారులతో కలిసి ఆయన పరిశీలించారు. సర్వే నెంబర్ 256లోని గుర్తించిన 25 ఎకరాల భూమి స్కూల్ భవన నిర్మాణానికి అనువుగా ఉన్నట్లు గుర్తించారు. వీలైనంత త్వరగా పాఠశాల నిర్మాణానికి శంకుస్థాపన చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఈడబ్ల్యూఐడీసీ ఎస్ఈ షఫీ, ఈఈ రాంచందర్, డీఈ ప్రతాప్, తహసీల్దార్ నాగార్జున, కాయితీ సాయిరెడ్డి, పాల్గొన్నారు.



స్థల పరిశీలన చేస్తున్న గణపతి రెడ్డి



లక్షలు వెచ్చించి.. వృథాగా వదిలేశారు

ప్రారంభానికి నోచని మార్కెట్ యార్డ్ దుకాణ సముదాయం

కాంట్రాక్టర్‌కు అందని బిల్లులు

పట్టించుకోని పాలకులు

6

మొదటి రోజు ప్రశాంతం

ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలు షురూ

జిల్లాలో 103 కేంద్రాల్లో

19,295 మంది విద్యార్థుల హాజరు

ఇబ్రహీంపట్నం ప్రభుత్వ కాలేజీలో

మాల్‌ప్రాక్టీస్ కింద ముగ్గురు బుక్

రంగారెడ్డి అర్బన్, మే 22 (ఆంధ్రజ్యోతి) : ఇంటర్మీడియట్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు మొదటి రోజు ప్రశాంతంగా జరిగాయి. గంట ముందుగా విద్యార్థులు పరీక్ష కేంద్రాలకు చేరుకున్నారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ప్రథమ, మధ్యాహ్నం 2.30 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు ద్వితీయ సంవత్సరం ఇంటర్ పరీక్షలు కొనసాగాయి. ఫస్టియర్‌లో 16,930 మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా 15,676 మంది విద్యార్థులు హాజరయ్యారు. 1,254 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. ఇబ్రహీంపట్నం జూనియర్ కళాశాలలో ముగ్గురు విద్యార్థులు మాల్ ప్రాక్టీస్ కింద బుక్కయ్యారు. సెకండియర్‌కు సంబంధించి 4,140 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కావాల్సి ఉండగా 3,619 మంది విద్యార్థులు హాజరయ్యారు. 521 మంది గైర్హాజరయ్యారు. గంట ముందుగా విద్యార్థులు చేరుకున్నారు. అన్ని కేంద్రాల వద్ద 144 సెక్షన్‌ను అమలు చేశారు.



	ఫస్టియర్	సెకండియర్
మొత్తం విద్యార్థులు	16,930	4,140
హాజరైన వారు	15,676	3,619
గైర్హాజరైన వారు	1,254	521

విస్తరణలో వేగం... ప్రగతికి దూరం

అభివృద్ధికి నోచని కడ్తాల్ మండలం

మండలమై ఏళ్లు గడుస్తున్నా ఒనగూరని సదుపాయాలు

ప్రభుత్వ కార్యాలయాలకు భవనాలు కరువు

బస్టాండ్ లేక ప్రయాణికుల ఇబ్బందులు

కళాశాల లేక విద్యార్థులు ఉన్నత విద్యకు దూరం

అందుబాటులో లేని వైద్య సదుపాయం

మహిళా సంఘం భవనం శంకుస్థాపనకే పరిమితం

కల తప్పిన పాలశీతలీకరణ కేంద్రం



బస్టాండ్ లేక రోడ్లపైన నిలుపుతున్న బస్సులు

కడ్తాల్, మే22(ఆంధ్రజ్యోతి): నగరానికి చేరువలో ఉండి వేగంగా విస్తరిస్తున్న కడ్తాల మండల కేంద్రం ఆశించిన ప్రగతికి నోచుకోలేదు. 2016లో మండల కేంద్రంగా ఏర్పడినప్పటికీ పెద్దగా వసతులు ఒనగూరలేదు. కల్వకుర్తి నియోజకవర్గానికి ముఖ ద్వారంగా ఉన్న కడ్తాల అభివృద్ధి విషయంలో పాలక ప్రభుత్వాలు, ప్రజా ప్రతినిదులు చొరవ చూపడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ ప్రాంతానికి చెందిన వ్యక్తి అయిన సీఎం రేవంత్ రెడ్డి కడ్తాల మండల కేంద్రం అభివృద్ధికి చేయూతనివ్వాలని ప్రజలు కోరుతున్నారు. 24 గ్రామ పంచాయతీలతో మండలం కొనసాగుతుంది. మండల పరిషత్ కార్యాలయం తొమ్మిదేళ్లుగా

మిగతా 8వ పేజీలో...

ప్రతిపాదనలకే పరిమితం

జాతీయ రహదారిపై ఉన్న కడ్తాలలో బస్టాండ్ ఏర్పాటు ప్రతిపాదనలకే పరిమితమైంది. ప్రయాణికులు ఏళ్ల కాలంగా ఇబ్బందులు పడుతున్నారు. ఎండ, వర్షం వచ్చినప్పుడు పడరాని పాట్లు పడుతున్నారు. బస్టాండ్ ఏర్పాటు గురించి అధికారులు, పాలకులు పట్టించుకోవడం లేదు.

ప్రత్యేక నిధులివ్వాలి



ఫోర్త్‌సిటీకి చేరువలో ఉన్న కడ్తాల ప్రాంత అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయించాలి. అసంపూర్తిగా మిగిలి పోయిన మండల పరిషత్ భవన నిర్మాణానికి రూ. కోటి అదనపు నిధులు మంజూరు చేసి పనులు పూర్తి చేయించాలి. మహిళా సంఘం, వ్యవసాయ శాఖ, గ్రంథాలయానికి, అంగన్‌వాడీ కేంద్రాలకు నూతన భవనాలు నిర్మించాలి. 50 పడకల ఆసుపత్రి ఏర్పాటు చేసి వైద్య సదుపాయాలు అందుబాటులోకి తేవాలి. ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలి. 108 అంబులెన్స్ లేక ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. అసంపూర్తిగా నిలిచి పోయిన తహసీల్దార్ కార్యాలయ భవనం, కేజీబీవీలను పూర్తి చేయాలి

గూడూరు లక్ష్మీనర్సింహారెడ్డి, మాజీ సర్పంచ్, కడ్తాల్

జాతీయ బీసీ సేన మండలాధ్యక్షురాలిగా అనితాగౌడ్

చౌదరిగూడ, మే 22(ఆంధ్రజ్యోతి): కొందుర్గ మండల జాతీయ బీసీ సేన మహిళా అధ్యక్షురాలిగా ఈరపురం అనితాగౌడ్‌ను గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. షాద్‌నగర్ అసెంబ్లీ జాగీయ బీసే సేన మహిళా అధ్యక్షురాలు బాప వరలక్ష్మి ఆధర్యంలో కమిటీని ఎన్నుకున్నారు. అలాగే ప్రధాన కార్యదర్శిగా ఐనాల రాధ, ఉపాధ్యాక్షురాలు బోయ యాదమ్మ, కార్యదర్శి బోయ లక్ష్మి, కోశాధికారిగా కటిక అరుణలను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో జాతీయ అధ్యక్షుడు బర్క కృష్ణయాదవ్, మాజీ జడ్పీటీసీ మచ్చ సుధాకర్ రావు, జిల్లా ప్రదాన కార్యదర్శి జువ్వ సుధాకర్, నియోజకవర్గ కార్యదర్శి జూపల్లి చంద్రశేఖర్, సంఘం నాయకులు వెంకటేష్, ప్యాట జయ, శ్రీకాంత్, అనూష, బాల్‌రాజ్, సర్వసతి, లక్ష్మయ్యగౌడ్ తదితరులు పాల్గొన్నారు.


అనితాగౌడ్‌కు నియామకపత్రం అందజేస్తున్న కృష్ణయాదవ్

పేదల సొంతింటి కల నెరవేరుస్తాం

నందిగామ, మే 22(ఆంధ్రజ్యోతి): పేదల సొంతింటి కల నెరవేరుస్తామని, వారి సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. గురువారం నందిగామ మండలంలోని అంతిరెడ్డిగూడ, జంగోనిగూడ. నర్సప్పగూడ గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్లకు ఎమ్మెల్యే స్థానిక నాయకులతో కలసి భూమిపూజ చేశారు. మొదటి విడతలో నర్సప్పగూడలో 27, అంతిరెడ్డిగూడలో 29, జంగోనిగూడలో 9 ఇందిరమ్మ ఇళ్లు మంజూరైనట్టు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సారథ్యంలో నియోజకవర్గానికి 3,500 ఇళ్లు మంజూరు చేస్తున్నారని తెలిపారు. అర్హులకే ఇళ్లు కట్టిస్తామన్నారు. ఇందిరమ్మ ఇళ్లకు ఉచితంగా ఇసుక ఇచ్చేందుకు ప్రభుత్వం ప్రణాళికలు చేస్తుందని తెలిపారు. అదే విధగా అంతిరెడ్డిగూడలో రూ.20లక్షలతో నిర్మిస్తున్న పాఠశాల భవనానికి ఆయన భూమి పూజ చేశారు. ఆయా కార్యక్రమాల్లో నాయకులు జంగ నర్సింలు, శివశంకర్‌గౌడ్, దేపల్లి కుమార్‌గౌడ్, కొమ్ముక్రిష్ణ, చంద్రపాల్‌రెడ్డి, దేపల్లి శంకరయ్యగౌడ్, మల్లేష్‌గౌడ్, రామస్వామిగౌడ్, యాదయ్యగౌడ్, రాజేందర్, అంజియాదవ్, రమేష్ అంజనేయులు, అధికారులు, గ్రామస్థులు పాల్గొన్నారు.


ఇంటి నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే శంకర్











లక్షలు వెచ్చించి.. వృథాగా వదిలేశారు

- ప్రారంభానికి నోచుకోని మార్కెట్ యార్డ్ దుకాణ సముదాయం
- కాంట్రాక్టర్‌కు నేటికీ అందని బిల్లులు
- 8 నెలలుగా వృథాగా ఉన్న మార్కెట్ షటర్లు
- టెండర్లు నిర్వహించక ఆదాయాన్ని కోల్పోతున్న మార్కెట్ యార్డ్


నిర్మాణం పూర్తయినా ప్రారంభించని దుకాణాలు

ఆమనగల్లు, మే 22(ఆంధ్రజ్యోతి): ఆమనగల్లు మార్కెట్ యార్డ్ ప్రాంగణంలో దుకాణ సముదాయం నిర్మించి ఆరు నెలలు గడిచినా నేటికీ అది ప్రారంభానికి నోచుకోవడం లేదు. దీంతో మార్కెట్ యార్డ్ ఆదాయాన్ని కోల్పోతుంది. దుకాణాల ప్రారంభం విషయంలో మార్కెట్ పాలకవర్గం, మార్కెటింగ్ శాఖ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. మార్కెట్ యార్డ్ ఆవరణలో 8 దుకాణాల(షెటర్ల) సముదాయ నిర్మాణానికి రూ.65లక్షలు మంజూరు అయ్యాయి. 2023 ఆగస్టు 18న వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్‌రెడ్డి నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అప్పటి మార్కెట్ కమిటీ చైర్మన్ నాలాపురం శ్రీనివాస్‌రెడ్డి, కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డిల పర్యవేక్షణలో పనులు కొనసాగాయి. పనులు పూర్తయినా పూర్తిస్థాయిలో బిల్లులు రాక వాటిని కాంట్రాక్టర్ చాలాకాలం స్వాధీనం చేయలేదని తెలుస్తోంది. రూ.65లక్షలకు రూ. 25.83లక్షల బిల్లులే చెల్లించారు. ఇటీవల దుకాణాలను మార్కెటింగ్ శాఖ ఇంజనీరింగ్ అధికారులు యార్డ్ అధికారులకు వాటిని స్వాధీన పరిచారు. దీంతో దుకాణాల ఎదుట హైదరాబాద్-శ్రీశైలం జాతీయ రహదారిని అనుసరించి ఉన్న ఆక్రమణలు తొలగించారు. దుకాణాలకు విద్యుత్ మీటర్లు బిగించారు. అయితే వ్యాపారులకు కేటాయించేందుకు టెండర్ ప్రక్రియ ప్రారంభించ లేదు. దీంతో రెడీ అయిన దుకాణాలు 8 నెలలుగా వృథాగా ఉన్నాయి. దీంతో మార్కెట్ కమిటీ ఆదాయాన్ని కోల్పోతోంది. దుకాణాలను ప్రారంభించేందుకు పాలకవర్గం చొరవ తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

మహిళా సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యం


లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే టి.రామ్మోహన్‌రెడ్డి

పరిగి, మే 22(ఆంధ్రజ్యోతి):కాంగ్రెస్ ప్రభుత్వం మహిళల సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని పరిగి ఎమ్మెల్యే టి.రామ్మోహన్‌రెడ్డి అన్నారు. గురువారం పరిగిలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ.. మహిళల ఆర్థిక పరిస్థితిని మెరుగుపర్చేందుకు అనేక పథకాలు అమలు చేస్తున్నట్టు తెలిపారు. మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందని తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తున్నట్టు చెప్పారు. దీంతో మహిళలు ఆనందంగా ఉన్నారని తెలిపారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సిద్దాంతి పార్థసారథి, పరిగి మార్కెట్ కమిటీ చైర్మన్ బి.పరశురాంరెడ్డి, వైస్ చైర్మన్ అయూబ్, తహసీల్దార్ ఆనంద్‌రావు, కమిషనర్ వెంకటయ్య, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు ఇ.కృష్ణ, నాయకులు అంజనేయులు, డి.అశోక్, తావుర్యానాయక్ పాల్గొన్నారు.

ప్రజల ఆరోగ్య పరిరక్షణే లక్ష్యం

పూడూరు: ప్రజల ఆరోగ్యాన్ని రక్షించడమే తమ లక్ష్యమని పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి అన్నారు. పూడూరు మండల పరిధి దేవనోనిగూడకు చెందిన ఎన్.పాండయ్య భార్య అనంతమ్మ అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందింది. ఈ మేరకు ఆమె వైద్య ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధికింద మంజూరైన రూ.లక్ష చెక్కును ఎమ్మెల్యే ఆమె కుటుంబానికి అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పేదలకు ప్రభుత్వం అన్ని విధాలా తోడ్పాటునందిస్తుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు పాల్గొన్నారు.

అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు

నవాబుపేట, మే 22(ఆంధ్రజ్యోతి):అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లను ప్రభుత్వం మంజూరు చేస్తుందని చేవేళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. గురువారం నవాబుపేట మండలం చివంచల్‌పేట్‌లో నిర్మించబోయి ఇందిరమ్మ ఇళ్లకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అర్హులైన ప్రతీ ఒక్కరికి ఇళ్లను మంజూరు చేస్తామన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని తెలిపారు. అభివృద్ధి, సంక్షేమ పథకాలను ఓర్వలేకనే విపక్షాలు ప్రభుత్వంపై విషప్రచారం చేస్తున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ గీతారాథోడ్‌సింగ్, ప్యాక్స్ చైర్మన్ పోలీస్ రాంరెడ్డి, వైస్‌చైర్మన్ బల్వంత్‌రెడ్డి, డైరెక్టర్ ఖదీర్, బాల్‌రాజ్, నర్సింహారెడ్డి, బలరాం, సర్పంచ్‌ల సంఘం మాజీ మండల అధ్యక్షుడు రావుగారి వెంకట్‌రెడ్డి, సీనియర్ నాయకులు తలారి ప్రభాకర్, రంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.


ఇళ్ల నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న ఎమ్మెల్యే యాదయ్య


వడ్లలో తేమ శాతాన్ని పరిశీలిస్తున్న అధికారి ఎన్.మోహన్ రెడ్డి

ధాన్యం కొనుగోలు కేంద్రం పరిశీలన

కొడంగల్ రూరల్, మే 22(ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని పర్సాపూర్‌లో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని గురువారం జిల్లా వ్యవసాయ అధికారి ఎన్.మోహన్‌రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులు దళారులను నమ్మి మోసపోకుండా కొనుగోలు కేంద్రాల్లోనే వడ్లను విక్రయించాలని సూచించారు. ధాన్యాన్ని తూర్పారబట్టి, బాగా ఎండబోసి కొనుగోలు కేంద్రాలకు తీసుకరావాలన్నారు. రైతులకు ఇబ్బందులు కలుగకుండా చూడాలని కేంద్రం నిర్వాహకులకు తెలిపారు. అనంతరం ధాన్యంలో తేమ శాతాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో కొడంగల్ సహాయ వ్యవసాయ సంచాలకులు కె.శంకర్‌రాథోడ్, ఏవో జి.తులసి, ఏఈఓ అశ్విని, కొనుగోలు కేంద్రం నిర్వాహకులు, రైతులు తదితరులు ఉన్నారు.

ఖానాపూర్‌కు సబ్‌స్టేషన్ మంజూరు

● 26న డిప్యూటీ సీఎంతో శంకుస్థాపన

తలకొండపల్లి, మే 22(ఆంధ్రజ్యోతి): మండలంలోని ఖానాపూర్ గ్రామానికి 33/11కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్ మంజూరైందని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి తెలిపారు. ఉపకేంద్రం ఏర్పాటుకు గురువారం అధికారులతో కలిసి ఎమ్మెల్యే స్థల పరిశీలన చేశారు. ఈ నెల 26న ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మాణానికి శంకుస్థాపన చేస్తారని కసిరెడ్డి వెల్లడించారు. కార్యక్రమానికి పెద్దఎత్తున ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆయన చెప్పారు. కల్వకుర్తి నియోజకవర్గంలో విద్యుత్ లో-వోల్టేజీ సమస్య నివారణకు అవసరమైన అన్ని గ్రామాల్లో అదనపు విద్యుత్ సబ్‌స్టేషన్లు, ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు.


సబ్ స్టేషన్‌కు స్థల మ్యాప్‌ను చూస్తున్న ఎమ్మెల్యే నారాయణరెడ్డి

ఆపరేషన్ కగార్‌పై న్యాయ విచారణ చేపట్టాలి

చేవెళ్ల, మే 22(ఆంధ్రజ్యోతి):ఆపరేషన్ కగార్‌పై న్యాయ విచారణ చేసి ప్రజలకు బహిర్గతం చేయాలని, దేశాన్ని మతోన్మాదుల నుంచి కాపాడుకోవాల్సిన బాధ్యత పౌరులపై ఉందని సీపీఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య అన్నారు. మే 26 నుంచి 31 వరకు చేవెళ్లలో జనసేవదళ్ శిక్షణ శిబిరం నిర్వహిస్తామని, గురువారం శిబిరానికి సంబంధించిన వాల్‌పోస్టర్‌ను పార్టీ రాష్ట్ర సమితి సభ్యులు పర్వతాలు, రామస్వామి, జిల్లా కార్యవర్గ సభ్యులు ప్రభులింగంలతో కలిసి ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ... నక్సలైట్ల ఏరివేతే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం చర్యలు చేపట్టిందని, కానీ వారితో సైద్ధాంతిక అంశాలపై చర్చించి పరిష్కారం వైపు అడుగులు వేయకపోవడం బాధాకరం అన్నారు. ఉగ్రవాదుల కంటే ఎక్కువ నక్సలైట్ల మీద ప్రతీకారం చర్యలకు పూనుకోవడం దుర్మార్గమని అన్నారు. జనసేవ కార్యకర్తలు ప్రకృతి వైపరీత్యాలు, విపత్తుల సమయాల్లో ప్రజలకు అండగా నిలిచే కార్యకర్తలన్నారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి సత్యానారాయణ, పార్టీ నాలుగు మండలాల కార్యదర్శులు సత్తిరెడ్డి, సుధీర్, శ్రీనివాస్, జంగయ్య, నాయకులు మంజుల, సుధాకర్‌గౌడ్, శివ, గోపాల్‌రెడ్డి, మొహినుద్దీన్ పాల్గొన్నారు.


చేవెళ్లలో వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న పాలమాకుల జంగయ్య తదితరులు

పెండింగ్ బిల్లుల చెల్లింపుల్లో ప్రభుత్వం నిర్లక్ష్యం

కడ్తాల్, మే 22(ఆంధ్రజ్యోతి):మాజీసర్పంచ్‌లకు రావాల్సిన పెండింగ్ బిల్లులను చెల్లించడంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని రాష్ట్ర సర్పంచ్‌ల సంఘం మాజీ అధ్యక్షుడు గూడూరు లక్ష్మీనర్సింహారెడ్డి విమర్శించారు. కడ్తాలలో గురువారం విలేకరులతో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలోని 12,769పంచాయతీల్లో చేసిన వివిధ పనులకు మాజీ సర్పంచ్‌లకు రూ.1,200కోట్ల బకాయిలు రావాల్సి ఉండగా.. ప్రభుత్వం రూ.153కోట్లే విడుదల చేయడమేంటని ఆయన ప్రశ్నించారు. పంచాయతీల వారీగా ఉన్న బకాయిలపై ప్రభుత్వం వైట్‌పేపర్ విడుదల చేయాలని జీఎల్ఎన్నార్ డిమాండ్ చేశారు. ఏడాదిగా పంచాయతీ ఎన్నికలు నిర్వహించక ప్రజలు అనేక సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని, పంచాయతీ కార్యదర్శులే అప్పులు తెచ్చి ప్రజాసమస్యలు తీరుస్తున్నారన్నారు. తమ బిల్లులు పూర్తిస్థాయిలో విడుదల చేయకుంటే రాష్ట్రస్థాయిలో ఉద్యమకార్యాచరణ రూపొందిస్తామని తెలిపారు.


మాట్లాడుతున్న లక్ష్మీనర్సింహారెడ్డి

యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో శిక్షణ తరగతులు ప్రారంభం

కీసర, మే 22(ఆంధ్రజ్యోతి):కాంగ్రెస్ జాతీయ నేత రాహుల్‌గాంధీ చేపట్టిన వైట్ టీషర్ట్ ఉద్యమాన్ని రాష్ట్రంలో మరింత ఉధృతం చేస్తున్నట్టు యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు జక్కిడి శివచరణ్‌రెడ్డి తెలిపారు. ఈ నేపథ్యంలో యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో కీసరలో మూడు రోజులపాటు శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఈ శిక్షణ తరగతులను గురువారం ప్రారంభించినట్టు చెప్పారు. 'కరుణ, ఐక్యత, అహింస, సమానత్వం, అందరికీ పురోగతి' అనే ప్రధాన అంశాలపై శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు చరణ్‌రెడ్డి తెలిపారు. రాంపల్లి దాయరలోని బాలవికాస కేంద్రంలో జరిగే శిక్షణ తరగతులను యువజన కాంగ్రెస్ నాయకులు విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

బియ్యాన్ని ఎఫ్‌సీఐకి తరలించాలి

» వికారాబాద్ కలెక్టర్ ప్రతీక్‌జైన్

పరిగి/బొంరాస్‌పేట్, మే 22 (ఆంధ్రజ్యోతి): రైస్ మిల్లులకు వచ్చిన ధాన్యాన్ని మరాడించి బియ్యాన్ని ఎఫ్‌సీఐకి తరలించాలని కలెక్టర్ ప్రతీక్‌జైన్ రైస్‌మిల్లర్ల యజమానులను ఆదేశించారు. గురువారం పరిగి శివారులోని వెంకటసాయి రైస్‌మిల్లును ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వర్షాల దృష్ట్యా ధాన్యం తడిపోకుండా గోదాముల్లో నిల్వ చేయాలన్నారు. నిలిచిపోయిన ఇంటిగ్రేటెడ్ మార్కెట్ పనులను ప్రారంభించి త్వరతగతిన పూర్తి చేయాలని మార్కెట్ కమిటీ చైర్మన్ పరశురాంరెడ్డికి సూచించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లింగ్యానాయక్, తహసీల్దార్ ఆనంద్‌రావు, టోక్యానాయక్, కట్కం బాలరాజ్ పాల్గొన్నారు.

రైతులను ఇబ్బందులకు గురి చేయొద్దు

రైతులను ఇబ్బందులకు గురి చేయొద్దని, కొనుగోళ్లను త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. మెట్లకుంట ఐకేపీ కేంద్రాన్ని పరిశీలించారు. రైతులతో మాట్లాడుతూ కొనుగోళ్లకు రైతులు సహకరించాలని, అవసరమైన లారీలు, గన్నీ బ్యాగులు పంపిస్తామని తెలిపారు. రికార్డు స్థాయిలో ధాన్యం కొనుగోళ్లు పూర్తి చేశామని అదనపు కలెక్టర్ లింగ్యానాయక్ అన్నారు. బొంరాస్‌పేట్ మండల కేంద్రంలోని ఐకేపీ కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. రైతులు ఇబ్బందులకు గురి కావొద్దని, రెండు రోజులపాటు లారీలు పంపిస్తామని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఇప్పటివరకు 49 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించి, రైతుల ఖాతాల్లో రూ.64 కోట్లు జమ చేసినట్లు వివరించారు. ఈ ఏడాది 80 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయనున్నట్లు తెలిపారు. గత సీజన్‌లో 50 వేల మెట్రిక్ టన్నులు మాత్రమే వచ్చాయని, జిల్లాలోని బాయిల్డ్ రైస్‌మిల్లులు 36 వేల మెట్రిక్ టన్నుల సామర్థ్యం ఉన్నాయని, మిగతా ధాన్యాన్ని పొరుగు జిల్లాలకు పంపించేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఆయనవెంట తహసీల్దార్ పద్మావతి, ఏపీయం సాయన్న, సీసీలు యాదయ్య తదితరులు ఉన్నారు.



పరిగిలో రైస్ మిల్లు యజమానితో మాట్లాడుతున్న కలెక్టర్ ప్రతీక్‌జైన్



పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణ

పూడూరు, మే 22(ఆంధ్రజ్యోతి): మండల పరిధి మిర్జాపూర్‌లో రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి అధికారులు బుధవారం ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించారు. మిర్జాపూర్‌లో మెస్సర్స్ సుందర్ సింథటిక్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ ప్రపోస్డ్ సైట్‌లో పర్యావరణ, ప్రజాభిప్రాయ సేకరణ పూర్తి చేశారు. కంపెనీ ఏర్పాటుపై స్థానికులు అభిప్రాయాన్ని మండలి అధికారులు సేకరించారు.



శిక్షణ కేంద్రాన్ని పరిశీలిస్తున్న జిల్లా రిసోర్స్ పర్సన్లు

టీచర్లకు శిక్షణ అవసరం

పరిగి, మే 22 (ఆంధ్రజ్యోతి): నైపుణ్యాలను మెరుగుపరుచుకునేందుకు ఉపాధ్యాయులకు శిక్షణ తరగతులు అవసరమని జిల్లా రిసోర్స్ పర్సన్లు నాగరాజు, నరసింహరాజు అన్నారు. పరిగిలోని జెడ్పీహెచ్‌ఎ్ నం:1లో స్కూల్‌లో నిర్వహిస్తున్న శిక్షణ శిబిరాన్ని వారు సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. శిక్షణ తరగతుల్లో నేర్చుకున్న విషయాలతో విద్యార్థుల ప్రగతి సామర్థ్యాలను పెంచేందుకు కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఎంఈఓ గోపాల్, మండల రిసోర్స్ పర్సన్లు ఉస్మాన్‌అలీ, వీణ, వెంకటప్రసాద్, నరేందర్‌రెడ్డి, లక్ష్మయ్య, ప్రసాద్, స్వప్న, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.



విజేత జట్లకు బహుమతులు అందజేస్తున్న రాందాస్ నాయక్, జవహర్‌లాల్

ముగిసిన క్రికెట్ టోర్నీ

కడ్తాల్, మే22(ఆంధ్రజ్యోతి): మైసిగండిలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ గురువారం అట్టహాసంగా ముగిసింది. టోర్నీలో వారం రోజులు యువకులు పాల్గొన్నారు. ముగింపు కార్యక్రమానికి పీసీసీ సభ్యుడు ఆయిళ్ల శ్రీనివా‌స్‌గౌడ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. విజేత జట్లకు కాంగ్రెస్ జిల్లా నాయకుడు జవహర్‌లాల్ నాయక్ రూ.15వేలు, రన్నర్స్‌కు బీజేపీ జిల్లా నాయకుడు సభావట్ రాందాస్‌నాయక్ రూ.11వేలు సమకూర్చారు. శ్రీనివా‌స్‌గౌడ్‌తో కలిసి టీంలకు నగదు, షీల్డ్‌లను బహూకరించారు. క్రీడలు శారీర దారుఢ్యం, మానసిక వికాసానికి దోహదపడతాయని వారు అన్నారు. విద్యార్థులు, యువకులు క్రీడల్లో రాణించేలా కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో నాయకులు రెడ్యానాయక్, హీరాసింగ్, తులసీరామ్, శివ, మల్లేశ్, శ్రీను, కల్యాణ్, భాస్కర్, సుమన్, సాయికుమార్, క్రీడాకారులు పాల్గొన్నారు.

ప్రజారోగ్య పరిరక్షణకు పెద్దపీట

కడ్తాల్, మే 22(ఆంధ్రజ్యోతి): ప్రజారోగ్య పరిరక్షణకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని పీసీసీ సభ్యుడు ఆయిళ్ల శ్రీనివా‌స్‌గౌడ్ అన్నారు. కడ్తాల మండలం మైసిగండికి చెందిన ఇస్లావత్ విశాల్‌నాయక్‌కు ముఖ్యమంత్రి సహాయని నిధి నుంచి మంజూరైన రూ.44వేల చెక్కును గురువారం మైసిగండిలో స్థానిక నాయకులతో కలిసి శ్రీనివాస్ గౌడ్ బాధిత కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్య, వైద్యం, ఉపాధి కల్పనకు ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందన్నారు. ప్రగతిని జీర్ణించుకోలేక విపక్షాలు ప్రభుత్వంపై తప్పుడు ప్రచారానికి ఒడిగట్టాయని శ్రీనివాస్ గౌడ్ మండిపడ్డారు. సన్న బియ్యాన్ని అందిస్తున్న ఘనత రేవంత్ రెడ్డికే దక్కిందన్నారు. కాంగ్రెస్ జిల్లా, మండల నాయకులు జవహర్‌లాల్‌నాయక్, హీరాసింగ్, తులసీ రామ్‌నాయక్, రాజు, విజయ, శారద, గోపాల్, చందు, సాయి, బీచ్య, రమేశ్, బాష, సురేశ్ తదితరులు పాల్గొన్నారు.

తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలి

బొంరాస్‌పేట్, మే 22 (ఆంధ్రజ్యోతి): తడిసిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని బీజేపీ మండల అధ్యక్షుడు శ్రావణ్‌గౌడ్, సీనియర్ నాయకులు బాబయ్యానాయుడు డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని ఐకేపీ కేంద్రం, మెట్లకుంటలోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను గురువారం సందర్శించారు. రైతులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి తడిసి మొలకెత్తిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలన్నారు. లేని పక్షంలో రైతుల తరపున ఆందోళన చేస్తామన్నారు. రైతులను పరామర్శించడానికి వస్తే కేసులు నమోదు చేస్తామని ఎస్‌ఐ చెప్పడం శోచనీయమన్నారు. ఈ కార్యక్రమంలో రాజారాంరెడ్డి, అనిల్‌కుమార్, కేతావత్ రాజేందర్, కేతావత్ శ్రీనివాస్, బీజేవైఎం నాయకులు నవీన్, మహేశ్ తదితరులు పాల్గొన్నారు.



మొలకెత్తిన వడ్లను చూపుతున్న బీజేపీ మండలాధ్యక్షుడు శ్రావణ్‌గౌడ్

ఒక్క ఇల్లూ మంజూరు చేయని బీఆర్‌ఎస్ పాలకులు

» కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

తలకొండపల్లి, మే 22(ఆంధ్రజ్యోతి): బీఆర్‌ఎస్ పదేళ్ల పాలనలో పేదలకు ఒక్క ఇల్లు కూడా మంజూరు చేయలేదని, డబుల్ బెడ్ రూం ఇళ్ల పేరుతో కాలం ఎల్లదీసిందని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తూ పేదలకు గూడు కల్పిస్తోందని అన్నారు. మండలంలోని జంగారెడ్డిపల్లిలో గురువారం ఎమ్మెల్యేతో కలిసి మార్కెట్ చైర్‌పర్సన్ యాటగీత నర్సింహ, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు డోకూరు ప్రభాకర్‌రెడ్డిలు ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ప్రొసీడింగ్ కాపీలు అందజేశారు. అనంతరం నిర్మాణానికి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. లబ్ధిదారులు నిబంధనల మేరకు ఇళ్లు నిర్మించుకోవాలన్నారు. నియోజకవర్గానికి మొదటి విడత 4,500 ఇళ్లు మంజూరయ్యాయని తెలిపారు. దశలవారీగా అర్హులందరికీ ఇళ్లు మంజూరుచేస్తామని చెప్పారు. రాష్ట్రాభివృద్ధి, పేదరిక నిర్మూలనకు సీఎం రేవంత్‌రెడ్డి ఎన్ని సాహసోపేత నిర్ణయాలు తీసుకుంటున్నారని నారాయణరెడ్డి చెప్పారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ లక్ష్మీదేవిరాములు, మాజీ సర్పంచ్ వరలక్ష్మీరాజేందర్ రెడ్డి, నాయకులు రమేశ్‌యాదవ్, డేవిడ్, యాదయ్య, అజీజ్, రేణురెడ్డి, అంజయ్య, వెంకట్‌రెడ్డి, ప్రదీప్‌రెడ్డి, అజీం, శ్రీనివాస్‌రెడ్డి, రాజేందర్, రవీందర్, నర్సింహ, యాదగిరి, నరేశ్, విష్ణుగౌడ్ తదితరులు పాల్గొన్నారు.



ఇళ్ల నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

గ్రామంలో జై సంవిధాన్ పాదయాత్ర

అనంతరం జంగారెడ్డిపల్లిలో జై బాపు... జై సంవిధాన్ పాదయాత్ర నిర్వహించారు. కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. ఎమ్మెల్యే మహాత్మాగాంధీ, అంబేడ్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. మహనీయుల ఆశయాలు, రాష్ట్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం రాజ్యాంగ వ్యతిరేక విధానాలను అవలంబిస్తోందని ఎమ్మెల్యే మండిపడ్డారు.

అనర్హులకు ఇళ్లు మంజూరైతే రద్దు చేస్తాం

మాడ్గుల: అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని ఎమ్మెల్యే నారాయణరెడ్డి అన్నారు. మాడ్గులలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ఎమ్మెల్యే, పీసీసీ కార్యదర్శి సూదిని రాంరెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు భట్టు కిషన్‌రెడ్డిలు శంకుస్థాపన చేశారు. అనర్హులకు ఇళ్లు మంజూరు చేశారని కొందరు గ్రామస్తులు ఎమ్మెల్యేతో అన్నారు. పేదలకు ఇళ్లు మంజూరు చేయలేదని చెప్పగా.. ఎమ్మెల్యే వారిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. తాను ప్రజలకోసం కష్టపడి పనిచేస్తున్నానని, తనను ఎవరూ ఏమీ అనొద్దని హెచ్చరించారు. అనర్హులకు ఇండ్లు మంజూరైతే వారి పేర్లను తొలగించాలని అధికారులను ఆదేశించారు. ఇప్పటికే ఇల్లు ఉన్న వారికి ఇందిరమ్మ ఇల్లు మంజూరైతే రద్దు చేయాలని, నిబంధనలు పాటించని అధికారులపై చర్యలు తప్పవన్నారు. అనంతరం ఇళ్ల లబ్ధిదాలకు నారాయణరెడ్డి ప్రొసీడింగ్‌లను అందజేశారు. ఇదిలా ఉంటే కాంగ్రెస్ నాయకులకు అనుకూలంగా ఉన్న వారికే ఇళ్లు మంజూరు చేశారని కొందరు విమర్శించారు.



అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న అన్వర్ పాషా, ఉపాధ్యాయులు

సమాజంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకం

పూడూరు, మే 22(ఆంధ్రజ్యోతి): ఉపాధ్యాయులు సమాజంలో అత్యంత కీలక పాత్ర పోషిస్తారని, విద్యార్థుల భద్రత, సంరక్షణలో వారి బాధ్యత అతి ముఖ్యమైనదని జిల్లా ఏహెచ్‌టీయూ టీం ఇన్‌చార్జి ఇన్‌స్పెక్టర్ షేక్ అన్వర్ పాషా అన్నారు. గురువారం పూడూరులోని తెలంగాణ మోడల్ స్కూల్‌లో ఉపాధ్యాయులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. ఎస్పీ నారాయణరెడ్డి ఆదేశాల మేరకు ఈ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు. మానవ అక్రమ రవాణా, లైంగిక నేరాల నుంచి పిల్లల రక్షణ, తదితర చట్టాలపై ఉపాధ్యాయులకు వివరించారు. జేజే చట్టం ప్రకారం బాలల హక్కులు, వారి సంరక్షణకు తీసుకోవాల్సిన చర్యలు, పోక్సో చట్టం కింద లైంగిక నేరాల నివారణ, శిక్షలు, బాధితులకు అందజేసే సహాయం తదితలపై గురించి వివరించారు. పిల్లలు ఏదైనా ప్రమాదంలో ఉన్నట్లు తెలిసినా, అసాధారణంగా ప్రవర్తిస్తున్నా ఉపాధ్యాయులు వెంటనే అధికారులకు సమాచారం ఇవ్వాలని కోరారు. పోలీసు శాఖ ద్వారా ఇలాంటి అవగాహన కార్యక్రమాలు తరచూ నిర్వహిస్తామని తెలిపారు. కార్యక్రమంలో స్కూల్ అసిస్టెంట్లు, ఏహెచ్‌టీయూ టీం హెడ్‌కానిస్టేబుల్ అలీమొద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామ పాలనాధికారుల పరీక్షకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

వికారాబాద్, మే 22(ఆంధ్రజ్యోతి): వికారాబాద్ జిల్లాలో గ్రామ పాలనా అధికారులపరీక్ష నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని అదనపు కలెక్టర్ సుధీర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం తన చాంబర్‌లో అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో మాట్లాడారు. పరీక్షలను ప్రభుత్వ నిబంధనల ప్రకారం నిర్వర్తించాలని, ఈ నెల 25న ఆదివారం వికారాబాద్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (బాలురు)లో పరీక్ష నిర్వహిస్తామని తెలిపారు. పరీక్ష ఉదయం 10:30 నుంచి మధ్యాహ్నం 1:30 వరకు ఉంటుందన్నారు. అభ్యర్థులు గంటముందే పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో ఆర్డీవో వాసుచంద్ర, డీటీడీవో కమలాకర్‌రెడ్డి, ఏఓ పర్వీన్‌బేగం, సూపరింటెండెంట్ నేమత్ అలీ, తహసీల్దార్ లక్ష్మీనారాయణ, ఈడీఎం మహమూద్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ సుధీర్

పానాదిని పరిశీలించిన ఎస్ఐ

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

తాండూరు రూరల్, మే 22(ఆంధ్రజ్యోతి): మండలంలోని ఓగీపూర్ నాపరాతి గనుల్లో అధికార పార్టీకి చెందిన ఓ నాయకుడు రైతుల ఉపయోగం కోసం ఉన్న పానాది రోడ్డు మూసివేశాడు. గురువారం ఆంధ్రజ్యోతిలో 'నాపరాతి వ్యర్థాలతో పానాది రోడ్డు మూసివేత' శీర్షికతో కథనం ప్రచురితమైంది. ఇందుకు కరన్‌కోట్ ఎస్ఐ విఠల్‌రెడ్డి స్పందించారు. నాపరాతి గనులకు వెళ్లి పానాది రోడ్డుపై విచారణ జరిపారు. పానాదిని మూసేస్తున్న వ్యక్తిని కలిసి వివరాలు సేకరించారు. కొన్నేళ్ల క్రితం తమ పొలం నుంచే పానాది ఉండేదని, ఇటీవల పక్కనే కాల్వ తీసి ఒక సైడుకు పానాది వేసేలా చర్యలు చేపడతామని ఆ రైతు ఎస్ఐ వద్ద అంగీకరించినట్టు తెలిపారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ఓగీపూర్, కరన్‌కోట్, కర్ణాటక రాష్ట్రం చత్రసాలా గ్రామాలకు వెళ్లే పానాదిని నిర్మించేలా చర్యలు చేపట్టాలని ఎస్ఐ ఆదేశించారు. త్వరలోనే పనులు ప్రారంభిస్తామని సదరు రైతు తెలిపినట్లు ఎస్ఐ చెప్పారు. ప్రజల రాకపోకలకు వినియోగించే పానాదిని కబ్జా చేస్తే కేసు నమోదు చేస్తామని ఎస్ఐ హెచ్చరించారు.



పానాదిలో రాళ్లు వేసిన ప్రదేశాన్ని పరిశీలిస్తున్న ఎస్ఐ విఠల్‌రెడ్డి

డాక్టరేట్ పొందిన పండిత్ మహ్మద్‌కు సన్మానం

కోట్‌పల్లి, మే 22(ఆంధ్రజ్యోతి): కోట్‌పల్లి మండలం జడ్పీహెచ్‌ఎస్ ఎన్నారం పాఠశాలలో హిందీ పండిత్‌గా పని చేస్తున్న మహ్మద్ ముఖ్తార్‌కు గ్లోబల్ ఇంటర్నేషనల్ యూనివర్సిటీ కొన్ని రోజుల క్రితం డాక్టరేట్‌ను ప్రకటించింది. థాయిలాండ్‌లో జరుగుతున్న గోల్డెన్ బుద్ధ ఎడ్యుకేషనల్ అవార్డ్స్‌లో భాగంగా గ్లోబల్ ఇంటర్నేషనల్ యూనివర్సిటీ లండన్ వారి తరఫున గౌరవ డాక్టరేట్ ప్రకటించింది. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని మహ్మద్‌ను వికారాబాద్ జిల్లా కేంద్రంలో జరుగుతున్న ఐదు రోజుల శిక్షణ కార్యక్రమంలో ఘనంగా సన్మానించారు. ఈ డాక్టరేట్ ప్రదానోత్సవం తేదీ 23 నుంచి 28 మే 2025 వరకు థాయిలాండ్‌లో జరగనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆర్‌యూపీపీ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ మునుపూరి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. ముఖ్తార్ అహ్మద్‌కు గ్రామీణ ప్రాంతాల్లో హిందీకి సేవలందించినందుకు గాను అవార్డు రావడం హర్షణీయం అని అన్నారు.

సమస్యల పరిష్కారానికి చర్యలు

» ఇళ్ల యజమానులకు నోటీసులు

యాచారం, మే 22(ఆంధ్రజ్యోతి): మండలంలోని వివిధ గ్రామాల్లో నెలకొన్న సమస్యల పరిష్కారంలో అధికారులు విఫలమయ్యారు. ఈ నెల 19న ఆంధ్రజ్యోతిలో 'సమస్యలున్నా పరిష్కారమేది?' శీర్షికన ప్రచురితమైన కథనానికి ఇన్‌చార్జి ఎంపీడీవో శైలజ, ఏంపీవో శ్రీలత స్పందించారు. నజ్దిక్‌సింగారంలోని డంపింగ్ యార్డులోకి రైతులు వెళ్లకుండా కొందరు అడ్డుకోవడంతో రెండు రోజుల పాటు కుంటలో చెత్తవేశారని తెలిపారు. మురుగు కాలువలను శుభ్రం చేయిస్తున్నామని, ఏ ఒక్క గ్రామంలోనూ పారిశుధ్య సమస్య లేకుండా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. పాడైన మ్యాన్‌హోల్స్‌కు మరమ్మతులు చేయిస్తున్నట్టు తెలిపారు. ధర్మన్నగూడ, నందివనపర్తి, నానక్‌నగర్, పిల్లిపల్లి, గున్‌గల్, మేడిపల్లి గ్రామాల్లో శిథిలమైన, పాడుబడిన ఇళ్ల యజమానులకు నోటీసులు జారీచేస్తున్నట్లు వెల్లడించారు. తాగునీటి పైప్‌లైన్‌లు లీకవకుండా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటున్నామన్నారు. నీటితొట్లలో 24గంటలూ నీరుండేలా పంచాయతీ కార్యదర్శులను ఆదేశించామని తెలిపారు.



బతుకమ్మ ఘాట్ వద్ద అమెజాన్ సంస్థ ప్రతినిధులు

అమెజాన్ సంస్థ సేవలు అమోఘం

కందుకూరు, మే 22(ఆంధ్రజ్యోతి): అమెజాన్ సంస్థ మండలంలోని కొత్తగూడ సున్నం చెరువు సుందరీకరణ పనులు చేపట్టడం గొప్ప విషయం అని ఇరిగేషన్ శాఖ డీఈ జగదీశ్వర్, కొత్తగూడ ప్రత్యేక అధికారి, కందుకూరు ఎండీవో సరిత హర్షం వ్యక్తం చేశారు. గురువారం కొత్తగూడ సున్నం చెరువుకట్ట, అలుగు, మరమ్మతులకు అమెజాన్ సంస్థ పనుల చేపట్టింది. సంస్థ ప్రతినిధులు ఆదిత్యచౌదరి, శంకర్‌ప్రసాద్, తాతాజీ, సురేశ్‌లతో కలిసి పనులను ప్రారంభించారు. మండలంలోనే కొత్తగూడ సున్నం చెరువు పెద్దదని, ఈ చెరువు బ్యూటిఫికేషన్‌కు అమెజాన్ సంస్థ సొంత నిధులతో పనులు చేయించడం సంతోషకరంగా ఉందన్నారు. ఇలాంటి సేవా కార్యక్రమాలకు ఇలాంటి ప్రైవేట్ సంస్థలు కూడా ముందుకు రావాలన్నారు. చెరువు సుందరీకరణతో కొత్తగూడ, కొత్తూరు, గూడూరు, తుమ్మలూరు, మాల గూడూరు, బండమీది గూడూరు గ్రామాల్లో భూగర్భ జలమట్టాలు పెరుగుతాయన్నారు. కార్యక్రమంలో ఇరిగేషన్ ఏఈ హబీబ్, మాజీ సర్పంచ్‌లు సాధ మల్లారెడ్డి, ఆర్.యాదయ్య, పంచాయతీ కార్యదర్శి ఉమాదేవి, గ్రామస్తులు, రైతులు, అమెజాన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గర్భిణులకు మెడికల్ కిట్ల పంపిణీ

తలకొండపల్లి, మే 22(ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని వీరన్నపల్లి గ్రామంలో గురువారం గర్భిణులకు మెడికల్ కిట్లు పంపిణీ చేశారు. ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ట్రస్ట్ చైర్మన్, మాజీ జడ్పీటీసీ ఉప్పల వెంకటేశ్ కిట్లను సమకూర్చారు. ఆశా కార్యకర్తలు, బీఆర్‌ఎస్ నాయకులు వాటిని పంపిణీ చేశారు. గర్భిణులు పౌష్టికాహారం తీసుకోవాలని సూచించారు. ఆశా కార్యకర్త శోభ, నాయకులు రాఘవేందర్, యాదయ్య, భరత్, వెంకటేశ్, ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.



మెడికల్ కిట్లు పంపిణీ చేస్తున్న ఆశా కార్యకర్తలు, నాయకులు



భాగ్యరెడ్డి వర్మ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే యాదయ్య

దళిత కిరణం భాగ్యరెడ్డి వర్మ

శంకర్‌పల్లి, మే 22(ఆంధ్రజ్యోతి): బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం భాగ్యరెడ్డి వర్మ చేసినకృషి మరువలేనిదని చేవెళ్ల ఎమ్మెల్యే యాదయ్య తెలిపారు. గురువారం సంఘసంస్కర్త భాగ్యరెడ్డి వర్మ జయంతి సందర్భంగా శంకర్‌పల్లి మున్సిపల్ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ.. హైదరాబాద్ గడ్డపై తొలి దళితపొద్దు భాగ్యరెడ్డి వర్మ అని కొని యాడారు. సంఘంలోని దురాచారాలను రూపుమాపేందుకు కృషిచేశారన్నారు. అంటరాని కులాలన్నింటిని కలిపి ఆదిహిందూగా పిలవాలని ఆయన వాదించారని అన్నారు. హైదరాబాద్‌లోని ఇసామియా బజార్‌లో అంటరానివారి కోసం ఆయన ప్రాథమిక పాఠశాలను స్థాపించారని తెలిపారు. భాగ్యరెడ్డి దేశంలోనే అరుదైన సామాజిక ఉద్యమ నాయకుడని శ్లాఘించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ యోగేష్, శంకర్‌పల్లి మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ చంద్రమోహన్, మాజీ కౌన్సిలర్లు చంద్రమౌళి, శ్రీనాథ్‌గౌడ్, అశోక్, నాయకులు ప్రవీణ్‌కుమార్, రాంరెడ్డి, అశోక్‌కుమార్, వెంకట్‌రెడ్డి, గోపాల్, రఘునందన్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు.

వైభవంగా విగ్రహ ప్రతిష్ఠ వేడుకలు

తలకొండపల్లి, మే 22(ఆంధ్రజ్యోతి): జూలపల్లిలో నూతనంగా నిర్మించిన వేంకటేశ్వరస్వామి ఆలయంలో విగ్రహ, ధ్వజ స్తంభ ప్రతిష్ఠ వేడుకలు కొనసాగుతున్నాయి. మూడు రోజులు నిర్వహిస్తున్న వేడుకలకు భక్తులు భారీగా తరలొస్తున్నారు. గురువారం మంటప దేవతపూజలు, సుదర్శన హోమం నిర్వహించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు ఆలయంలో పూజలు చేశారు. శుక్రవారం ధ్వజస్తంభ ప్రతిష్ఠ, శ్రీదేవి భూదేవి సమేత వేంకటేశ్వర స్వామి కల్యాణం ఉంటుందని ఆలయ కమిటీ తెలిపింది.



సుదర్శన హోమంలో పాల్గొన్న భక్తులు



బొడ్రాయి పూజలో భీం భరత్ తదితరులు

ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత

షాబాద్, మే 22(ఆంధ్రజ్యోతి): ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందరి కాంగ్రెస్ చేవెళ్ల ఇన్‌చార్జి భీంభరత్ అన్నారు. గురువారం నాందార్‌ఖాన్‌పేట్‌లో బొడ్రాయి ప్రతిష్ఠాపన, మైసమ్మ, గ్రామదేవతల విగ్రహ పునఃప్రతిష్ఠాపన కార్యక్రమానికి హాజరై పూజలు చేశారు. ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతనను అలవర్చుకోవాలన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కాలుష్య నియంత్రణ బోర్డు సభ్యులు సత్యనారాయణరెడ్డి, మాజీ ఎంపీటీసీ వెంకట్‌రెడ్డి, నాయకులు మానయ్య, పెంటారెడ్డి, యాదయ్య, బాలకృష్ణారెడ్డి, మల్లేష్‌గౌడ్, పద్మారెడ్డి, రాఘవేందర్, లింగారెడ్డి, శేఖర్‌రెడ్డి, బల్వంత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

‘భూ భారతి’తో సమస్యల పరిష్కారం



- ఇబ్రహీంపట్నం ఆర్డీవో కె.అనంతరెడ్డి

ఫేస్ టు ఫేస్

యాచారం, మే 22(ఆంధ్రజ్యోతి): భూ భారతి చట్టంతో రైతుల భూ సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరిస్తామని ఇబ్రహీంపట్నం ఆర్డీవో కె.అనంతరెడ్డి తెలిపారు. డివిజన్ పరిధిలో 1,080, తహసీల్దార్ల పరిధిలో 802 భూ సమస్యలున్నాయని చెప్పారు. ఫార్మాసిటీ భూ వివాదాలను పరిష్కరించడానికి కలెక్టర్ ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారని వెల్లడించారు. ఈమేరకు ఆయన ‘ఆంధ్రజ్యోతి’తో పలు విషయాలు పంచుకున్నారు.

ప్రశ్న: డివిజన్ పరిధిలో ఎన్ని భూ సమస్యలున్నాయి?

జవాబు : ఆర్డీవో పరిధిలో మొత్తం 1,080 భూ సమస్యలున్నాయి. వాటిని వారం రోజుల్లో పరిష్కరిస్తాం.

ప్ర: తహసీల్దార్ల పరిధిలో ఎన్ని పెండింగ్‌లో ఉన్నాయి. మండలాల వారీగా ఎన్ని ఉన్నాయి. వాటిని ఎప్పుడు పరిష్కరిస్తారు?

జ: తహసీల్దార్ల పరిధిలో 802 ఉన్నాయి. ఇబ్రహీంపట్నంలో 193, యాచారంలో 283, మంచాలలో 163, అబ్దుల్లాపూర్‌మెట్‌లో 85, హయత్‌నగర్‌లో 1, మాడ్గులలో 77 భూ సమస్యలున్నాయి. వారం పది రోజుల్లో పరిష్కరిస్తాం.

ప్ర: ఫార్మాసిటీ భూ హద్దుల గుర్తింపులో రైతులనుంచి అందిన ఫిర్యాదులపై మీ స్పందనేమిటి?

జ: 15 రోజుల్లో ఫెన్సింగ్ పూర్తవుతుంది. పరిహారం కోసం రైతులనుంచి ఫిర్యాదులు అందాయి. కలెక్టర్‌తో పాటు ఉన్నతాధికారులకు వివరించాం. కలెక్టర్ చొరవ తీసుకుంటారు.

ప్ర: భూ భారతి చట్టంతో ఏమైనా ఇబ్బందులున్నాయా? రిజిస్ట్రేషన్ల సమయంలో పోర్టల్ సరిగా పనిచేస్తుందా?

జ: భూ భారతి పోర్టల్‌తో ఎలాంటి ఇబ్బందులు లేవు. ఇంత వరకు పోర్టల్ ఏనాడరూ మొరాయించలేదు.

ప్ర: పరిహారం పూర్తిస్థాయిలో రాలేదని చాలా మంది రైతులు ఆందోళన చెందుతున్నారు. వారికి పరిహారం ఎప్పుడిస్తారు?

జ: చాలామంది రైతులకు పరిహారం అందించాం. ఇంకా ఎవరైనా మిగిలి ఉంటే విచారణ చేసి పరిహారం అందిస్తాం. అవసరమైతే మరో మారు సర్వేచేస్తాం. రైతులు ఆందోళన చెందరాదు. వారిని ఆదుకునేందుకు ప్రభుత్వం ఎల్లవేళలా చర్యలు తీసుకుంటుంది.

విస్తరణలో వేగం.. ప్రగతికి దూరం

(ఐదో పేజీ తరువాయి)

అద్దె భవనంలో కొనసాగుతోంది. భవన నిర్మాణానికి ఎస్డీఎఫ్ నిధుల నుంచి మూడేళ్ల క్రితం రూ.50లక్షలు మంజూరయ్యాయి. 2023 సెప్టెంబర్ 8న అప్పటి ఎమ్మెల్యే గుర్కా జైపాల్‌యాదవ్ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. నిధులున్నంత వరకు కాంట్రాక్టర్ పనులు చేపట్టాడు. ఆ తర్వాత అదనపు నిధులు విడుదల కాక పనులు నిలిచిపోయాయి. వ్యవసాయ శాఖ కార్యాలయానికి సొంత భవనం లేక పాత పశువుల ఆసుపత్రి భవనంలో కొనసాగుతుంది. 2023లో మహిళా సమాఖ్య భవన నిర్మాణానికి రూ.20 లక్షలు మంజూరై ఓ వెంచర్ పదిశాతం భూమిలో శంకుస్థాపన చేశారు. అనంతరం స్థానికుల అభ్యంతరంతో పనులు జరగక నిధులు వెనక్కి వెళ్లాయి. కడ్తాలలో 4 అంగన్‌వాడీ కేంద్రాలకుగాను కేవలం ఒకదానికి మాత్రమే భవనం ఉంది. దశాబ్దాలుగా గ్రంథాలయం భవనం లేక గ్రామ పంచాయతీలో కొనసాగుతోంది.



నిధుల లేమితో అసంపూర్తిగా మండల పరిషత్ భవన సముదాయం

వైద్య సదుపాయం లేక ఇబ్బందులు

కడ్తాల మండలంలోని 24 గ్రామ పంచాయతీలకు మైసిగండిలో ఒక పీహెచ్‌సీ మాత్రమే ఉంది. అక్కడ అంతంత మాత్రమే వైద్య సదుపాయాలు అందుతున్నాయి. ప్రభుత్వ ఆసుపత్రి ఏర్పాటు ప్రతిపాదనలకే పరిమితమైంది. 108 అంబులెన్స్ కూడ లేక అత్యవసర పరిస్థితులలో రోగులు ఇబ్బందులు పడుతున్నారు.

కళాశాలలు లేక ఇబ్బందులు

కడ్తాలలో మూడు, రావిచెడ్, ముద్విన్, ఎక్వాయిపల్లి, చరికొండ, కడ్తాల ఆశ్రమ పాఠశాల, మరో నాలుగు ప్రైవేట్ ఉన్నత పాఠశాలలు ఉన్నాయి. ప్రతి ఏటా ఆయా పాఠశాలల్లో సుమారు 600ల మంది విద్యార్థులు పదోతరగతి పూర్తి చేసుకుంటున్నారు. కాగా ప్రభుత్వ జూనియర్‌కళాశాల లేక ఉన్నత విద్యకు పేద విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. జెడ్పీ బాలుర ఉన్నత పాఠశాలకు ప్రహరీ లేక మూగ జీవాలు సంచరిస్తున్నాయి. గిరిజన వసతి గృహం, ఆశ్రమ పాఠశాలలో కూడ తగిన వసతులు లేవు. కేజీబీవీలో నీటికొరత ఉంది.

దయనీయంగా పాలశీతలీకరణ కేంద్రం

కడ్తాల పాలశీతలీకరణ కేంద్రం దయనీయంగా తయారైంది. 50 ఏళ్లక్రితం నిర్మించిన కేంద్రం భవనాలు శిథిలావస్థకు చేరుకున్నాయి. చాలా వరకు యంత్రాలు తుప్పుపట్టాయి. కేంద్రం ఎదుట నిర్మించిన దుకాణాలు ఏడాదైనా ప్రారంభానికి నోచులేకోలేదు. అదేవిధంగా అనేక కాలనీలలో అంతర్గత మురుగు కాల్వలు, సీసీ రోడ్లు, తాగునీటి సదుపాయం లేదు. ఇకపోతే మినీ స్టేడియం నిర్మాణం కలగానే మిగిలింది.



అవగాహన సదస్సులో శాస్త్రవేత్తలు నిర్మల, సుచరితాదేవి

పంట మార్పిడితో ఎంతో మేలు

ఆమనగల్లు, మే 22(ఆంధ్రజ్యోతి): పంట మార్పిడి, జీవ ఎరువుల ఉపయోగం ద్వారా నేల నాణ్యత మెరుగవుతుందని ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్తలు డాక్టర్ ఎ.నిర్మల, డాక్టర్ సుచరితాదేవిలు అన్నారు. జీవ ఎరువులు సూక్ష్మజీవులను పెంపొందించి భూసారాన్ని పెంచుతాయని తెలిపారు. ఆమనగల్లు మండలం చింతలపల్లిలో గురువారం రైతులకు మండల వ్యవసాయ శాఖ అధికారి శ్రీనివాస్‌గౌడ్ అధ్యక్షతన నిర్వహించిన అవగాహన సదస్సుకు వారు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. పంటల సాగు, చీడపీడల నివారణ, విత్తనాల ఎంపిక, భూసార పరీక్షలు, జీవ ఎరువుల ఉపయోగం తదితర విషయాల గురించి రైతులకు వ్యవసాయ శాఖ అధికారులు అవగాహన కల్పించారు. ఒకే రకమైన పంటను పదేపదే వేయడం వల్ల మట్టిలో పోషకాలు తగ్గి దిగుబడి పడిపోతుందన్నారు. మట్టిలో సారాన్ని పెంచడానికి పంట మార్పిడి విధానం అవసరమన్నారు. సాగులో రైతులు తగిన మెళకువలు పాటించాలన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ కళాశాల విద్యార్థులు స్వప్నశ్రీ, ఏఈవో కేదార్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

న్యూట్రిషన్ కిట్ల పంపిణీ



కిట్లు పంపిణీ చేస్తున్న సూపరింటెండెంట్ డా.రాజేంద్రప్రసాద్

చేవెళ్ల, మే 22(ఆంధ్రజ్యోతి): రెండు వారాలకు మించి దగ్గు, జ్వరం, బరువు తగ్గడం, ఆకలి మందగించడం వంటి లక్షణాలు ఉంటే వైద్యులను సంప్రదించాలని చేవెళ్ల ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రాజేంద్రప్రసాద్ అన్నారు. ఈమేరకు గురువారం టీబీ రోగులకు న్యూట్రిషన్ కిట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో వైద్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

‘సీఎస్కే’ అభివృద్ధికి కృషి : వీర్లపల్లి

షాద్‌నగర్, మే 22(ఆంధ్రజ్యోతి): సీఎస్కే విల్లాస్ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే, ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ తెలిపారు. ఏకగ్రీవంగా ఎన్నికైన సీఎస్కే విల్లాస్ నూతన అభివృద్ధి కమిటీ గురువారం ఎమ్మెల్యేను కలిసింది. ఈ సందర్భంగా వీర్లపల్లి మాట్లాడుతూ పరిగి రోడ్డు నుంచి విల్లాస్ వరకు రూ.5కోట్లతో రోడ్డును త్వరలో ప్రారంభిస్తామని తెలిపారు. అదేవిధంగా నూతన కమిటీ సభ్యులు.. అందరినీ కలుపుకొని విల్లాస్‌ను అభివృద్ధి చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యుల కోరిక మేరకు పలు అభివృద్ధి పనులకు హామీ ఇచ్చారు. నూతన కమిటీ అధ్యక్షుడిగా ఎన్నికైన బంటారం మహేష్‌గౌడ్‌తో పాటు సభ్యులను అభినందించారు. కార్యక్రమంలో అరటి యాదయ్య, గోపాల్, రమేష్ గౌడ్, ప్రసన్న, భిక్షపతి, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



లక్ష్మమ్మ మృతదేహానికి నివాళులర్పిస్తున్న పామెన భీంభరత్

పీసీసీ కార్యదర్శి రాంరెడ్డికి మాతృవియోగం

షాబాద్, మే 22(ఆంధ్రజ్యోతి): మాచన్‌పల్లికి చెందిన పీసీసీ కార్యదర్శి రాంరెడ్డి తల్లి లక్ష్మమ్మ బుధవారం అనారోగ్యంతో మృతి చెందింది. ఈమేరకు విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల నియోజకవర్గం ఇన్‌చార్జి పామెన భీంభరత్, రాష్ట్ర కాలుష్య నియంత్రణ బోర్డు సభ్యుడు సత్యనారాయణరెడ్డి, సర్దార్‌నగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ సురేందర్‌రెడ్డి, పలువురు నాయకులు గురువారం మృతదేహానికి నివాళులర్పించారు. అనంతరం రాంరెడ్డిని వారు పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. పరామర్శించిన వారిలో నాయకులు తదితరులు ఉన్నారు.

‘ఉపాధి’లో అక్రమాలకు చెక్!

(ఐదో పేజీ తరువాయి)

వివరాలు, బిల్లుల చెల్లింపులు తదితర వివరాలన్నీ యుక్తధార యాప్ ఆధారంగానే జరగనున్నాయి. ఆర్థికసంవత్సరం మొత్తానికి అవసరమైన లేబర్ బడ్జెట్ ఆమోదం తెలుపుతుంది. కూలీలు చేయాల్సిన పనులు కేంద్రమే గుర్తిస్తుంది. పనులు చేసిన కూలీలకు కేంద్రమే నేరుగా బిల్లులు చెల్లించనుంది. ‘యుక్తధార’ మొబైల్ యాప్ వినియోగం ఇప్పటికే ప్రారంభమైంది. తొలిదశలో జిల్లా వ్యాప్తంగా మండలానికి ఒక గ్రామాన్ని పైలట్ ప్రాజెక్టుగా తీసుకుని అమలు చేస్తున్నారు. రెండో దశలో జిల్లాలోని అన్ని గ్రామాల్లోనూ దీనిని అమలు చేయనున్నారు. యుక్తధార యాప్ జియో స్పేషియల్ ప్లానింగ్ పోర్టల్‌కు అనుగుణంగా యుక్తధార పనిచేస్తుంది. ఈ క్ర మంలో ఉపాధి పనులను గుర్తించిన అనంతరం వాటిని జియో ట్యాగింగ్ ద్వారా యాప్‌లో నమోదు చేయాల్సి ఉంటుంది. అదేవిధంగా పనులకు వచ్చే కూలీల వివరాలు సైతం పొందుపర్చనున్నారు. అయితే, జియో ట్యాగ్ చేసిన పనుల వద్దే కూలీల ఫొటోలను కూడా తీసి యాప్‌లో అప్‌లోడ్ చేస్తారు. దాంతో ఏమాత్రం అవకతవకలకు తావుండదు.

ఎంపికైన గ్రామాలివే..

పైలెట్ ప్రాజెక్టు ద్వారా జిల్లాలోని 21 మండలాల్లో ఒక్కో గ్రామాన్ని మొదటి విడతలో పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేశారు. అబ్దుల్లాపూర్‌మెట్ మండలం అనాజీపూర్, ఆమనగల్లు మండలం మేడిగడ్డ తండా, చేవెళ్ల మండలం కమ్మెట, చౌదరిగూడ మండలం గుంజల్‌పహాడ్, ఫరూక్‌నగర్ మండలం అన్నవరం, ఇబ్రహీంపట్నం మండలం రాయ్‌పోల్, కడ్తాల మం డలం నార్లకుంట తండా ‘యుక్తధార’ యాప్ అమ లు కోసం ఎంపిక చేశారు. అలాగే కందుకూరు మండలం కొత్తూరు, కేశంపేట మండలం సంతాపూ ర్, కొందుర్గు మండలం శ్రీరంగపురం, కొత్తూరు మం డలం శేరిగూడ, మాడ్గుల మండలం అందుగల్, మ హేశ్వరం మండలం దుబ్బచర్ల, మంచాల మండలం తాళ్లపల్లిగూడను పైలెట్ ప్రాజెక్టు కింద తీసుకున్నారు. అలాగే మొయినాబాద్ మండలం చిలుకూరు, నందిగామ మండలం అప్పారెడ్డిగూడ, షాబాద్ మండలం బోడంపహాడ్, శంషాబాద్ మండలం కవ్వగూడ, శంకర్‌పల్లి మండలం మాసానిగూడ, తలకొండపల్లి మండలం జంగారెడ్డిపల్లి, యాచారం మండలం యాచారంలో యుక్తధార పోర్టల్ ద్వారా ఉపాధిహామీ పనులు చేపడుతున్నారు.

క్రైం కార్నర్

విద్యుదాఘాతంతో ఇద్దరు వ్యక్తులు, రెండు గేదెలు మృతి

- జీవాలను కాపాడబోయి వ్యక్తి దుర్మరణం



శేఖర్, శ్రీకాంత్ యాదవ్ (ఫైల్)

శంషాబాద్ రూరల్/ మే 22 (ఆంధ్రజ్యోతి): విద్యుదాఘాతంతో వ్యక్తితో పాటు రెండు గేదె లు మృతి చెందిన సంఘటన బుధవారం శంషాబాద్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. సీఐ నరేందర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. మున్సిపల్ పరిధిలోని తొండుపల్లికి చెందిన శేఖర్(33) పశువుల కాపరి. కాగా, ఊరి బయట ఉన్న అదే గ్రామానికి చెందిన ఓ వ్యక్తి తన పొలం చుట్టూ ఫెన్సింగ్ వేసి బోరు మోటర్ వేయించాడు. అయితే, బోరు మోటర్ స్టార్టర్‌ను కడీలకు బిగించాడు. మంగళవారం రాత్రి భారీ వర్షం కురిసింది. స్టార్టర్ వైర్లు బయటకు తేలడంతో ఫెన్సింగ్ వైర్లకు తగిలాయి. దాంతో మేతకు వెళ్లిన రెండు గేదెలకు కరెంట్ షాక్ తగిలి కొట్టుమిట్టాడుతుండగా.. వాటిని కాపాడబోయిన శేఖర్‌కూ కరెంట్ షాక్ కొట్టడంతో గేదెలతో పాటు అతడు కూడా అక్కడికక్కడే మృతిచెందాడు. గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియాకు తరలించి.. కుటుంబసభ్యులకు అప్పగించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

హోటల్ క్లీన్ చేస్తుండగా మరొకరు..

నందిగామ : విద్యుదాఘాతంతో వ్యక్తి మృతిచెందిన సంఘటన నందిగామ పోలీస్‌స్టేషన్ పరిధిలోని నర్సప్పగూడలో శివారులో గురువారం చోటుచేసుకుంది. నర్సప్పగూడకు చెందిన కావలి శ్రీకాంత్ యాదవ్(35) గ్రామ శివారులోని చేగూర్ రోడ్డులో ఉన్న సొంత పొలంలో హోటల్ నిర్వహిస్తున్నాడు. ఈక్రమంలో అతడు గురువారం షెడ్డు పైభాగం క్లీన్ చేస్తుండగా విద్యుదాఘాతానికి గురై మృతిచెందాడు. మృతదేహా న్ని షాద్‌నగర్ కమ్యూనిటీ ఆసుపత్రికి తరలించారు. ఈమేరకు మృతుడి భార్య కల్పన ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఇన్‌స్పెక్టర్ ప్రసాద్ తెలిపారు.

వెలిజర్లలో కుక్కల స్వైర విహారం

యువకుడిపై దాడి.. తీవ్ర గాయాలు



యువకుడి కాలుపై కరిచిన కుక్క

షాద్‌నగర్ రూరల్, మే 22(ఆంధ్రజ్యోతి): ఫరూఖ్‌నగర్ మండలం వెలిజర్లలో వీధి కుక్కలు గ్రామంలో స్వైర విహారం చేస్తున్నాయి. మనుషులపై దాడి చేసి కరుస్తుండటంతో ఆందోళన చెందుతున్నారు. ఆటో చౌరస్తాలో కుక్కలు పలువురిపై దాడి చేసి గాయపరిచాయి. ఈక్రమంలో గురువారం ప్రణయ్ అనే యువకుడిపై కుక్క దాడి చేయడంతో అతడి కాలుపై తీవ్ర రక్తగాయమైంది. అదేవిధంగా పశువులపై కూడా దాడి చేసి కరుస్తున్నాయని స్థానికులు వాపోతున్నారు. అధికారులు వీధి కుక్కల బెడద నుంచి కాపాడాలని కోరుతున్నారు.

బైక్‌ను ఢీకొన్న క్రూయిజర్ గుర్తుతెలియని వ్యక్తి మృతి

- మృతుడిది నల్గొండ జిల్లా చందంపేట మండలం గాగిల్లపురం!

యాచారం, మే 22(ఆంధ్రజ్యోతి): యాచారం పోలీస్‌స్టేషన్ పరిధిలోని చింతపట్ల గేటు వద్ద గురువారం రాత్రి క్రూయిజర్ ఢీకొనడంతో గుర్తుతెలియని బైకిస్ట్(34) దుర్మరణం చెందాడు. పోలీసుల కథనం మేరకు.. మండల పరిధిలోని మాల్ నుంచి యాచారం వైపు గురువారం రాత్రి క్రూయిజర్ వేగంగా వచ్చి చింతపట్ల గేటు వద్ద ఎదురుగా వస్తున్న బైక్‌ను బలంగా ఢీకొట్టడంతో బైక్‌పై ఉన్న వ్యక్తి తలకు తీవ్రగాయా లయ్యాయి. దాంతో సంఘటనా స్థలంలోనే మృతిచెందాడు. జేబులో నల్గొండ జిల్లా చందంపేట మండలం గాగిల్లపురం పేరుతో ఉన్న గుర్తింపు కార్డు లభ్యమైంది. అయితే, కార్డుపై మృతుడి పేరు లేదు. పోలీసులు మృతదేహాన్ని ఇబ్రహీంపట్నం సివిల్ ఆసుపత్రికి తరలించారు.

‘పట్నం’లో నేడు ఎమ్మెల్యే మల్‌రెడ్డి పర్యటన

యాచారం, మే 22(ఆంధ్రజ్యోతి): ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి నేడు(శుక్రవారం) ఇబ్రహీంపట్నంలో పర్యటించనున్నారు. ఈమేరకు మండల కేంద్రంలోని రైతువేదికలో ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను లబ్ధిదారులకు పంపిణీ చేస్తారని ఇన్‌చార్జి ఎంపీడీవో శైలజ ప్రకటనలో తెలిపారు. వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులు హాజరై ప్రొసీడింగ్స్ తీసుకోవాలన్నారు. అధికారులు హాజరుకావాలన్నారు.

వైభవంగా హనుమాన్ జయంతి



కొందుర్గులో హనుమాన్ శోభాయాత్ర

హనుమాన్ జయంతిని పురస్కరించుకొని ఆలయాలకు భక్తులు పోటెత్తారు. జిల్లావ్యాప్తంగా గురువారం హనుమాన్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ నేపథ్యంలో ఆంజనేయ స్వామి ఆలయాలను పచ్చటి తోరణాలు, పుష్పాలతో శోభాయమానంగా అలంకరించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు ప్రత్యేక పూజలు, అభిషేకాలు, హోమం నిర్వహించారు. పలు చోట్ల హనుమాన్ శోభాయాత్ర చేపట్టారు. ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.



ఇబ్రహీంపట్నం : హనుమాన్ శోభాయాత్రలో భక్తులు



కేశంపేట : హనుమాన్ చాలీసా పారాయణంలో భక్తులు



కొత్తూర్ : ఆంజనేయస్వామి ఆలయంలో భక్తులు



షాద్‌నగర్ రూరల్ : పూజలో భక్తులు



కడ్తాల్ : అన్మాస్‌పల్లిలో నిర్వహించిన హనుమాన్ జయంతిలో డీసీసీబీ డైరెక్టర్ వెంకటేశ్, లక్ష్మారెడ్డి, మైసమ్మ దేవతకు పూజలు నిర్వహిస్తున్న ఏఎంసీ చైర్‌పర్సన్ గీతా నర్సింహ

పేదలందరికీ ‘ఇందిరమ్మ ఇళ్లు’




శంకర్‌పల్లి : మున్సిపల్‌లో ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలు ఇస్తున్న ఎమ్మెల్యే యాదయ్య

చేవెళ్ల, మే 22(ఆంధ్రజ్యోతి): ఇల్లు లేని పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చేందుకు సీఎం రేవంత్‌రెడ్డి కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. గురువారం మండలంలో సింగప్పగూడ, చేవెళ్ల పట్టణంలోని సీపీఐ కాలనీ, ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం సమీపంలో ఇందిరమ్మ ఇళ్లకు భూమిపూజ చేసి, లబ్ధిదారులకు ప్రొసీడింగ్స్ అందజేశారు. మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులున్నారు.

శంకర్‌పల్లి : అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లను అందిస్తామని ఎమ్మెల్యే యాదయ్య తెలిపారు. శంకర్‌పల్లి మున్సిపల్ కార్యాలయంలో లబ్ధిదారులకు ఇంటి మంజూరు పత్రాలను అందజేసిన అనంతరం గోపులారంలక్ష ఇళ్లకు భూమి పూజ చేశారు. కమిషనర్ యోగేష్, ప్రత్యేకాధికారి సురేష్‌బాబు, ఎంపీడీవో వెంకయ్యగౌడ్, పశువైద్యాధికారి శ్రావణిగౌడ్, మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ చంద్రమోహన్, మాజీ కౌన్సిలర్లు చంద్రమౌళి, శ్రీనాథ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

కేశంపేట : అర్హులందరికీ కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లు ఇస్తుందని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, కేశంపేట మాజీ సర్పంచ్ శ్రీధర్‌రెడ్డి అన్నారు. గ్రామంలో ఇళ్లకు ముగ్గు పోయించి, భూమిపూజ చేశారు. 56 ఇళ్లు మంజూరైనట్లు తెలిపారు. ఇన్‌చార్జి ఎంపీడీవో కిష్టయ్య, కార్యదర్శి విద్యావతి, శ్రీకాంత్‌రెడ్డి, అనసూయమ్మ, యుగంధర్, రాములు పాల్గొన్నారు.

కడ్తాల్ : పేదల ఆకాంక్షలకనుగుణంగా రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పథకాలు రూపొందించి అమలు చేస్తుందని ఆమనగల్లు మార్కెట్ చైర్‌పర్సన్ గీతా నర్సింహ, వైస్ చైర్మన్ భాస్కర్‌రెడ్డిలు అన్నారు. కర్కల్‌పహాడ్‌లో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ప్రొసీడింగ్‌లను వారు అందజేశారు. అనంతరం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నర్సింహ, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు బీచ్యానాయక్, యువజన కాంగ్రెస్ మండలాధ్యక్షుడు బోసు రవిలతో కలిసి ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు భూమి పూజ చేశారు. షాబొద్దీన్, హీరాసింగ్, కృష్ణయ్య, స్కైలాబ్, అశోక్, తదితరులు పాల్గొన్నారు. కడ్తాల మండలం మైసిగండిలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు పీసీసీ సభ్యుడు శ్రీనివాస్ గౌడ్ భూమిపూజ చేశారు. కార్యదర్శి జంగయ్య, ఇందిరమ్మ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



కడ్తాల్ : మైసిగండిలో భూమిపూజ చేస్తున్న శ్రీనివాస్‌గౌడ్

తలకొండపల్లి : మండల పరిధిలోని గట్టిప్పలపల్లి గ్రామంలో గురువారం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి సహకారంతో ఇందిరమ్మ ఇళ్లు మంజూరైన లబ్ధిదారులకు నాయకులు ప్రొసీడింగ్స్ అందజేసి భూమిపూజ చేశారు. మాజీ వైస్ ఎంపీపీ శ్రీనివాస్ రెడ్డి, నాయకులు రేణురెడ్డి, రాజశేఖర్, అంజయ్య, శ్రీను, మశ్చేందర్, మల్లేశ్, శంకర్, రాములు, పవన్ వాల్మీకి, విజేందర్, మహేశ్, రాజు, తదితరులు పాల్గొన్నారు.



కేశంపేట : భూమిపూజ చేస్తున్న మాజీ సర్పంచ్ శ్రీధర్‌రెడ్డి

కందుకూరు : ప్రతీ నిరుపేద కుటుంబానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తున్నట్లు తిమ్మాపురం మాజీ ఎంపీటీసీ వట్నాల ఈశ్వర్‌గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల మాజీ మహిళా అధ్యక్షురాలు బుక్క ప్రశాంతి పాండురంగారెడ్డిలు అన్నారు. తిమ్మాపురం, పులిమామిడి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మంజూరైన ప్రొసీడింగ్స్‌ను అందించారు. తిమ్మాపురంలో 54మందికి, పులిమామిడిలో 23మందికి ఇళ్లు మంజూరైనట్లు తెలిపారు. నాయకులు పి.ప్రశాంత్‌రెడ్డి, ఎస్.నర్సింహ, జి.పారేష, జి.అంజయ్య, శ్రీను, ఉదయ్‌కిరణ్, జంగమ్మ, పాండురంగారెడ్డి, నరేందర్‌రెడ్డి, రమేష్, బి.గంగాధర్‌రెడ్డి, పి.రవీందర్, మహేందర్‌రెడ్డి, పి.మహేష్ తదితరులు పాల్గొన్నారు.



కందుకూరు : తిమ్మాపురంలో భూమిపూజ చేస్తున్న మాజీ ఎంపీటీసీ ఈశ్వర్‌గౌడ్

207వ రోజుకు చేరిన రిలే దీక్షలు

తలకొండపల్లి, మే 22(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రం ఏర్పాటు కోసం గట్టిప్పలపల్లి గ్రామస్థులు పోరాటం ఉధృతం చేశారు. పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు కొనసాగిస్తున్నారు. గట్టిప్పలపల్లిని మండల కేంద్రంగా ప్రకటించాలని కోరుతూ చేపట్టిన రిలే నిరాహార దీక్షలు గురువారం 207వ రోజుకు చేరాయి. జేఏసీ నాయకులు, వివిధ పార్టీల నేతలు, యువకులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. దీక్షలకు సంఘీభావంగా నిరసన ర్యాలీ నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ఏర్పాటు చేసే 11 కొత్త మండలాల్లో గట్టిప్పలపల్లిని చేర్చాలని జేఏసీ నాయకులు డిమాండ్ చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల వరకు గట్టిప్పలపల్లిని మండల కేంద్రంగా ప్రకటించకపోతే ఎన్నికలను బహిష్కరిస్తామని తెలిపారు. జేఏసీ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

కార్యకర్తల కుటుంబాలకు అండగా బీఆర్ఎస్



ఆర్థిక సాయం అందిస్తున్న నాయకులు

తలకొండపల్లి, మే 22(ఆంధ్రజ్యోతి): కార్యకర్తల కుటుంబాలకు బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని బీఆర్ఎస్ నాయకులు అన్నారు. చీపునుంతల గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త ఇంజమూరు రజనిబాబు అనారోగ్యంతో చికిత్స పొందుతూ మృతిచెందాడు. మృతదేహాన్ని గురువారం బీఆర్ఎస్ నాయకులు సందర్శించి నివాళులర్పించారు. బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. బీఆర్ఎస్ తరఫున రూ.22వేలు, ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా రూ.3వేలు అందజేశారు. నరోత్తమ్‌రెడ్డి, జనార్దన్‌రెడ్డి, వెంకటయ్య, బాలకుమార్‌గౌడ్, రాజు, బ్రహ్మాచారి, గిరి, మధు, బాలకృష్ణ, అల్వాల్‌రెడ్డి, తదితరులున్నారు.

చికిత్స పొందుతున్న వ్యక్తికి ఆర్థిక సాయం

కేశంపేట, మే 22(ఆంధ్రజ్యోతి): చింతకుంటపల్లికి చెందిన ఇబ్రహీం రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి శంషాబాద్‌లో చికిత్స పొందుతున్నాడు. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ యువ నాయకుడు పోచమోని రమేష్ గురువారం ఆసుపత్రిలో ఆయన్ను పరామర్శించి, చికిత్స నిమిత్తం బాధితుడి కుటుంబ సభ్యులకు రూ.5వేలు అందించారు. ఇబ్రహీం త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. మల్లేష్‌యాదవ్, శ్రీకాంత్, యూసుఫ్, నజీర్ ఉన్నారు.